# ప్రజల మనిషి



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# ప్రజల మనిషి

ప్రజాసేవే తమ జీవిత పరమావధిగా సుమారు 35 ఏండ్ల రాజకీయ జీవితం గడిపిన ధీరోదాత్త మహానాయకుడు డా॥ మర్రి చెన్నారెడ్డిగారు రాష్ట్ర బహుముఖ ప్రగతికి చేస్తున్న కృషి, భారత రాజకీయ రంగంలో ఆయన నిర్వహిస్తున్న గురుతర పాత్ర ఈ ప్రచురణలో సంక్షిప్తంగా ప్రస్తావించడం జరిగింది. బుక్‌లింక్స్ కార్పొరేషన్ వారు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని డాక్టరుగారి జీవిత విశేషాలు కూడా క్లుప్తంగా ఈ రచనకు జోడించాను.

డాక్టరు గారి గురించి అభిప్రాయం వ్యక్తపరిచే అవకాశం కల్పించినందుకు ప్రచురణ కర్తలకు కృతజ్ఞత తెలుపుతున్నాను.

**తుల్లపాటి కుటుంబరావు**

అధికార భాషా కమిషన్ సభ్యులు

ఆంధ్రప్రదేశ్

విజయవాడ

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

తొలి ప్రచురణ :   నవంబర్, 1979

ప్రతులు :

మూల్యం :   రెండు రూపాయలు

తుర్లపాటి కుటుంబరావు

ప్రచురణ కర్తలు :   బుక్ లింక్స్ కార్పొరేషన్ లిమిటెడ్
నారాయణగూడా
హైదరాబాద్ - 500 027

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

## మామాట

స్వాతంత్ర్య సమరంలో, ఆ తర్వాత భారత దేశ పునర్ నిర్మాణ కార్యక్రమంలో ఇతర ప్రాంతాల వారివలె మన రాష్ట్రానికి చెందిన ఎందరో ప్రముఖులు ఎన్నో త్యాగాలు చేశారు.

మన దేశంలోనే కాక అనేక ప్రపంచ దేశాల్లో తెలుగు వారు ఎన్నో గురుతర బాధ్యతలను నిర్వహిస్తున్నారు. కీలకమైన పద వుల్లో ఉండి ఆయా ప్రాంతాల్లో అసంఖ్యాక ప్రజానీకానికి తమ సేవల వల్ల ప్రయోజనం లభించేటట్లు నిరంతరం కృషి చేస్తున్నారు. అనేక కారణాల వల్ల వారి శక్తి సామర్థ్యాలకు, ప్రతిభకు తగిన ప్రచారం లభించడం లేదు. ఇదొక విషయం.

దేశ పరిపాలనా బాధ్యతల నిర్వహణ విషయంలో గత మూడు దశాబ్దాలుగా ఆంధ్ర ప్రముఖులు అనేక మంది ప్రముఖ పాత్ర నిర్వహించారు. సమాజంలో అన్ని తరగతులకు చెందిన వారిలో లోటుపాట్లు ఉన్నట్లే మన నాయకుల్లో కూడా కొందరిలో కొన్ని బలహీనతలు గాని, లోటుపాట్లు గాని ఉంటే ఉండవచ్చు. అయిన దానికి, కాని దానికి నాయకులను విమర్శించే వారు విమర్శించినా సమాజానికి ఈ నాయకులు చేసిన సేవలు, వారిజీవిత విశేషాలు, వారు నిర్వహించిన పాత్రను మనం విస్మరించలేము. ఈ అంశం దృష్టిలో ఉంచుకొనే కొందరు ఆంధ్ర ప్రముఖుల జీవిత విశేషాలు ప్రచురించడం అవసరమని స్నేహితులు మమ్ము లను ప్రోత్సహించారు.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ మర్రి చెన్నారెడ్డిగారి గురించిన ప్రచురణతో ప్రముఖులు జీవిత విశేషాల ప్రచురించాలన్న ఆలోచనకు కార్య రూపం ఇవ్వడం జరిగింది.

సుప్రసిద్ధ నాయకులు జీవిత విశేషాలను చక్కగా విడమర్చి చెప్పడంలో తనకు తానే సాటి అని పేరుపొందిన, తెలుగు ప్రజలందరికి సుపరిచితులైన ప్రముఖ పత్రికా రచయిత, అధికార భాషా సంఘం సభ్యులు అయిన శ్రీ తుర్లపాటి కుటుంబరావుగారు ఈ బాధ్యత నిర్వహణకు తగినవారని మేము భావించాము.

మేము కోరగానే డా॥ మర్రి చెన్నారెడ్డి గారి జీవిత విశేషాలను మాత్రమే కాక ముఖ్యమంత్రిగా ఆయన చేసిన వివిధ ప్రసంగాలను, అమలు జరిపిన పథకాలను, చేపట్టిన కార్యకలాపాలను సమీక్షిస్తూ వ్రాశారు. వారికి మా కృతజ్ఞత.

ఇట్లు

**కె. బి. సత్యనారాయణ**

బుక్ లింక్స్ కార్పొరేషన్ ప్రచురణ కర్తలు

నారాయణగూడా

హైదరాబాద్

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మేధావి, ఉత్సాహి, సాహసవంతుడు, పరిపాలనా దక్షుడేకాక క్షణంలో ఏ విషయాన్నైనా లోతుగా అర్థం చేసుకోగల మహావ్యక్తి.

నాకు వారితో పరిచయం ఏర్పడిన కొద్ది కాలంలోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఆయన జరుపుతున్న కృషి నన్ను ముగ్ధుడిని చేసింది.

—గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# 20 నెలల్లో సర్వతో ముఖాభివృద్ధి

ఎందరో మహనీయుల త్యాగ ఫలంగా 1947లో మనదేశం స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకొని సర్వతంత్ర స్వతంత్రాధికారాలతో 1950లో ప్రజాస్వామిక రిపబ్లిక్‌గా అవతరించింది. స్వరాజ్య ఫలితాన్ని దేశంలో ప్రతి వ్యక్తికి అందచేసి సర్వతోముఖంగా దేశాన్ని అభివృద్ధి పరిచేందుకు మన జాతీయ నాయకులు కంకణం ధరించారు.

మన తొలి ప్రధాని, మహానాయకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దేశ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారు. ప్రణాళికాబద్ధమైన వికాస కార్యక్రమాలకు నాంది పలికారు. దేశాన్ని పారిశ్రామికవంతం చేయడానికి పథకాలు వేశారు. సాంకేతిక, వైజ్ఞానిక రంగాలలో దేశం ఉన్నత స్థానాన్ని అందుకొనేటందుకు చక్కటి సోపానాలను ఏర్పరిచారు. వ్యవసాయ ప్రధానమైన ఈదేశాన్ని సస్యశ్యామలం చేసే నిమిత్తం వివిధ ప్రాంతాలలో నదులపై ఆనకట్టలు కట్టడానికి తలపెట్టారు. నవ భారత నిర్మాణానికి ఆ విధంగా ఆయన గట్టి పునాదులు నిర్మించారు. అలీన విధాన కర్తగా నెహ్రూజీ దేశ కీర్తి ప్రతిష్ఠలను దిగంత వ్యాప్తం చేశారు. నెహ్రూ అనంతరం దేశ నాయకత్వాన్ని స్వీకరించి స్వల్ప కాలం మాత్రమే

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ప్రధానిగా ఉన్న శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి సయితం అవే విధానాలను కొనసాగించి చిరకీర్తిని ఆర్జించుకున్నారు.

అటు తరువాత దేశ సారథ్యాన్ని వహించిన శ్రీమతి ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా దేశ గౌరవాన్ని ఎంతగానో పెంచారు. పదకొండు సంవత్సరాల పదవీకాలంలో దేశానికి సుస్థిరమైన పాలన చేకూర్చడమే గాక అన్ని వర్గాల ప్రజల శ్రేయో సంక్షేమాల నిమిత్తం ముందెన్నడూ లేనంతగా కార్యక్రమాలను అమలు జరిపారు. బలహీన వర్గాల చీకటి జీవితాలలో ఆనంద జ్యోతులు వెలిగించారు. వ్యావసాయిక, పారిశ్రామిక రంగాలలో ఎన్నో రెట్లు ఉత్పత్తి పెరిగింది. అప్పుడప్పుడు తలెత్తే అరాచక శక్తులను అదుపులోకి తెచ్చి ప్రజా జీవితంలో శాంతి, సుఖం నెలకొనేటట్టు చేశారు. శ్రీమతి ఇందిరాగాంధీ రూపొందించిన అభివృద్ధి కార్యక్రమాలు సర్వే సర్వత్రా నవ చైతన్యం కలిగించాయి.

## దేశంలో అశాంతి

1977 ఎన్నికలలో అప్పటి రాజకీయ వాతావరణాన్ని ఆసరాగా తీసుకొని కొన్ని పరస్పర వ్యతిరేక రాజకీయ పక్షాలు ఏకమై కేంద్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకొన్నాయి. అధికార పక్ష-ముఠాల మధ్య కలహాలవల్ల అనుక్షణం ప్రభుత్వం ఎప్పుడు పడిపోతుందో అనే పరిస్థితి ఏర్పడింది. చాలా రాష్ట్రాలలో కూడా ప్రభుత్వాల సుస్థిరత సన్నగిల్లింది. వివిధ రంగాలలో, ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో అశాంతి ప్రబలింది. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో సయితం ప్రజల మాన ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది. జనతా పార్టీలో ఆది నుంచి పెరుగుతూ వచ్చిన కీచులాటలు అంతర్జాతీయ రంగంలో మన దేశ

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ప్రతిష్ఠను దెబ్బతీసినవని పరిశీలకులు భావిస్తూవచ్చారు. క్రొత్త విదేశాంగ విధానం మన పొరుగు దేశాలకు సహాయ పడిందేమో కాని మనకు మాత్రం ఇసుమంత మేలు చేయలేకపోయింది. ధరలు ఆకాశాన్ని అంటాయి అల్లకల్లోల పరిస్థితులు పోలీసు శాఖకు సయితం విస్తరించాయి. ఎక్కడ చూసినా ఒకటే అశాంతి, ఒకటే అరాచకం.

జనతా పార్టీ పాలనలో భారత రాజకీయాకాశంలో కారు మేఘాలు ఆవరించాయని, దేశ ఆర్థిక పరిస్థితి విచ్ఛిన్నమైనదని, శాంతి భద్రతలు క్షీణించాయని ఎన్నో ఆరోపణలు వచ్చాయి. ఇందిరాగాంధి ప్రభుత్వం ఎంతో ప్రయాసతో సమకూర్చిన విదేశీ మారకం ద్రవ్య నిలువలు హరించిపోయాయని, దొంగ రవాణా వ్యాపారులు కడచిన రెండున్నర సంవత్సరాలలో విశృంఖలులై, దేశాన్ని కష్టాల పాలు చేసినట్టు వార్తలు వస్తున్నాయి. ద్రవ్యోల్బణం మళ్ళీ విజృంభించి సామాన్యుడి జీవితాన్ని దుర్భరం చేస్తున్నది.

## రాష్ట్రంలో ప్రశాంతి

కేంద్రంలోనూ, ఇతర రాష్ట్రాలలోనూ పరిస్థితి ఇలాఉండగా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాల పట్ల దృష్టిని కేంద్రీకరించి నిర్విరామంగా కృషిచేస్తున్నది. దేశంలో మరే రాష్ట్రంతో పోల్చినా మన రాష్ట్రంలో శాంతి భద్రతలు మెరుగుగా ఉన్నాయి. తెలుగు నాట పౌర జీవనం సుఖ శాంతులతో సాగుతున్నది. అభివృద్ధి కార్యక్రమాలు ద్విగుణీకృతోత్సాహంతో అమలు జరుగుతున్నాయి.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

## సుదీర్ఘమైన పరిపాలనానుభవం

క్రిందటి పర్యాయం జరిగిన ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ (ఐ) పట్ల, శ్రీమతి ఇందిరాగాంధి నేతృత్వం పట్ల, డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వం పట్ల అచంచలమైన విశ్వాసాన్ని ప్రకటించారు. అపూర్వమైన ఆదరణ చూపించారు. ఆ పార్టీకి ఘనవిజయాన్ని చేకూర్చి అధికారంలో ప్రతిష్ఠించారు. సుదీర్ఘమైన పరిపాలనా అనుభవంగల మన ముఖ్యమంత్రి రాష్ట్రాభ్యుదయ రథాన్ని ఒడుదుడుకులు లేకుండా, వేగంగా, ముందుకు నడిపిస్తున్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ప్రధానమైన పదవులను నిర్వహించడమే కాకుండా, ఉత్తరప్రదేశ్ వంటి సువిశాలమైన రాష్ట్రానికి గవర్నరుగా ఉండి డాక్టర్ చెన్నారెడ్డి గణనీయమైన అనుభవాన్ని గడించారు. స్వతఃసిద్ధమైన సామర్థ్యానికి అనుభవం తోడు కాగా, డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వం మన రాష్ట్రం అన్ని విధాలా ముందుకు పోవడానికి దోహదం చేస్తున్నది. అందువల్లనే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం తన పూర్తి పదవీ కాలం, అంటే అయిదు సంవత్సరాలలో సాధించలేని ఎన్నో ఘనవిజయాలను ఈ రాష్ట్రం స్వల్ప వ్యవధిలోనే సాధించగలిగింది.

డాక్టర్ చెన్నారెడ్డిగారు ప్రజల మనిషి. ప్రజా శ్రేయస్సునే కాంక్షిస్తూ, లక్ష్య సాధనకు నిర్విరామంగా కృషి చేస్తున్న ప్రజా నాయకుడు. ఈర్ష్య, అసూయల వల్ల, రాజకీయ కారణాల వల్ల ఆయనపై ఎవరు ఎన్ని అభాండాలు వేసినా పేద ప్రజల సముద్ధరణ ప్రయత్నం నుంచి దృష్టిని మరల్చని ధీరోధాత్తుడు ఆయన. విమర్శను సహృదయంతో స్వీకరించి అందరితో మైత్రీభావం పెంపొందించుకోవాలని ఆయన అభిప్రాయం. రాష్ట్ర సమగ్ర వికాసానికి అదే ఉత్తమ మార్గమని ఆయన విశ్వాసం.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

## అందరినీ కలుపుకుపోవాలన్న ఆకాంక్ష

హైదరాబాద్‌లో 1970 మే 10వ తేదీన గోల్కొండ పత్రికకు ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ చెన్నారెడ్డి తన అభిప్రాయాన్ని ఇలా స్పష్టం చేశారు: ''ఎవరు ఏమన్నా, ఎన్ని విమర్శలు చేసినా అందర్నీ కలుపుకుపోవాలన్నదే నా ప్రయత్నం. కేవలం రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని దానిని సాధించేందుకు సహనంతో అందరినీ కలుపుకు పోవాలని నేను అనుకొంటున్నాను. పదవులు వస్తూ ఉంటాయి. పోతూ ఉంటాయి. అయితే, పదవిలో ఉండగా పది మందికీ ఉపయోగపడే పని చేయాలన్నదే నా ఉద్దేశం. ఎవరినో సాధించి, చరిత్ర సృష్టించాలని నేను ఎప్పుడూ ఆలోచించను. అలాంటి చరిత్ర ఎవరికి గుర్తుంటుంది? అందుకే అలాంటి చరిత్రపై విశ్వాసం లేదు''.

## అన్ని మతాల పట్ల ఆదరణ

తన దేశాన్ని, తన రాష్ట్రాన్ని ఎంతగా అభిమానిస్తారో ఆయన అంతగా తన మతాన్ని, తన సంస్కృతిని అభిమానిస్తారు అయితే, ఇతర మతాల పట్ల, కూడా అంతే సమాదరణ చూపగల ఔదార్యం ఆయనకు ఉంది. ఒక ముస్లిం పర్వదిన సభలో మాట్లాడుతూ ఆయన ''హిందువు అయినందుకు నేను గర్విస్తున్నాను. ముస్లిములైనందుకు మీరూ గర్వించండి'' అన్నారు. సంకుచితత్వం లేని రీతిలో తన మతాన్ని, సంస్కృతిని అభిమానించడంలో ఆయన ఘనత ఉన్నది. కులానికి ఆయన ప్రాధాన్యం ఇవ్వరు. ఒకానొక సభలో మాట్లాడుతూ ''యాదవ కులంలో పుట్టిన శ్రీకృష్ణుడు లోకారాధ్యుడైనాడు. ఏ కులంలో పుట్టితేనేమి? ప్రతిభా వ్యుత్పత్తులతో మనిషి ఎదగాలి. అందుకే కులానికి ప్రాముఖ్యంలేదు''. అన్నా

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

రాయన. చారిత్రక కారణాల వల్ల సమాజంలో అట్టడుగున వుండి పోయిన హరిజనుల పట్ల, గిరిజనుల పట్ల, వెనుకబడిన తరగతుల పట్ల ఆయనకు అపారమైన సానుభూతి ఉంది ఆయన రూపొందించిన విధానాలలో, తీసుకొనే చర్యలలో బడుగు వర్గాలకు ఏదైనా మేలు చేయాలనే ఆర్తి అడుగడుగునా కనిపిస్తుంది. మాటలలో గాక, చేతలలో మంచిని చూపెంచడం ఆయన విధానం.

డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రి పదవి వహించినప్పటి నుంచి ప్రజల ప్రాథమిక అవసరాలను, అంటే తినేందుకు తిండి, కట్టేందుకు వస్త్రాలు, తలదాచుకోడానికి ఇల్లు ప్రతివారికి ఏర్పడాలనే సంకల్పంతో పట్టుదలగా పని చేస్తున్నారు. అందుచేతనే ఏ పథకం గురించి ఆలోచించినా ఈ ఆశయాల సాధన ఆయన దృష్టిలో ఉంటుంది.

తిరుమల-తిరుపతి దేవస్థాన ధర్మ కర్తృత్వ వ్యవస్థలో చెన్నారెడ్డి ప్రభుత్వం తెచ్చిన మార్పు ఇందుకు ఒకఉదాహరణ. భక్తిశ్రద్ధలతో యాత్రికులు స్వామికి సమర్పించే ధనం ప్రజోపయోగ కార్యక్రమాలకు ఉపయోగపడటం ఎట్టి పరిస్థితులలోనూ దుర్వినియోగం కాకుండా చూడటం లక్ష్యంగా ఎక్కువమందికి ధర్మకర్తృత్వ వ్యవస్థలో అవకాశం కల్పిస్తూ ఈ మార్పులను అమలు జరిపారు.

## భూమి పంపకం

భూమిలేని వారికి ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పంచినంత భూమిని ఏ రాష్ట్రంలోనూ ఏ ప్రభుత్వమూ ఇంత స్వల్ప వ్యవధిలో పంచలేదు అనడం అతిశయోక్తి కాదు. మన రాష్ట్రావతరణానంతరం జరిగిన అభివృద్ధిని

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

పరిశీలించినప్పటికీ, డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్య తలను స్వీకరించిన అనంతరం జరిగిన అభివృద్ధి అంతకు పూర్వం జరిగిన అభివృద్ధి కంటె మిన్న అని కూడా స్పష్టమవుతుంది.

పేద వారికి ఇళ్ళ స్థలాలు కేటాయించడమే కాకుండా వారి కోసం అధిక సంఖ్యలో ఇళ్ళు నిర్మించి ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన విధానం. బలహీనవర్గాల పట్ల ప్రభుత్వానికి కల ఆదరాభిమానాలకు ఈ సంక్షేమ కార్యక్రమాలే ప్రత్యక్ష నిద ర్శనం. కడచిన రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ఇచ్చిన సందేశంలో బడుగు వర్గాల పట్ల ఆయనకున్న అభిమానం, ఆదరణ, వాత్సల్యం వ్యక్తం అవు తున్నవి."

## "ప్రజలకు ఉపయోగించని ప్రణాళికలు నిరర్థకం"

"ప్రజలలో ఆశలు రేకెత్తించి భవిష్యత్తుపై వారికి ప్రగాఢ విశ్వా సాన్ని కల్పించడం కాకుండా, వారి జీవన విధానంలో గణనీయమైన మార్పు తేవడానికి, వారి పరిస్థితులు మెరుగు పరచడానికి కృషి చేయాలని ఈ ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉన్నది. ఎంతో గొప్ప ప్రణాళికలు వేసుకొని వాటిని సాధించినా, ఎంత పెద్ద ప్రాజెక్టులు నిర్మించినా, ఎన్ని భారీ పరిశ్రమలు స్థాపించినా అవి ఎవరికొరకైతే ఉద్దేశించబడినవో వారికి వాటి వలన ప్రయోజనం చేకూరకపోతే వాటి మనుగడే వృథా.

"గతంలో అనేక కార్యక్రమాల వల్ల సంపన్నులకే ప్రయోజనం చేకూరిన సంఘటనలను గుణపాఠంగా తీసుకొని ఇంతవరకు నిర్ల క్ష్యం చేయబడిన వర్గాల అభ్యున్నతికి ఉపయోగపడే పెక్కు కార్య

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

క్రమాలు మా ప్రభుత్వం చేపట్టింది. వాటిని దృఢ సంకల్పంతో అమలు జరుపుతుంది."

## బలహీన వర్గాలకై బహుముఖ పథకాలు

రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలవారికి ఉద్యోగాలలో, విద్యా సంస్థలలో ఏర్పరచిన రిజర్వేషన్ సౌకర్యాన్ని మరో పది సంవత్సరాల పాటు పొడిగించడానికి డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. పంచాయతీ సంస్థలలో కొన్ని స్థానాలను బలహీన వర్గాల కోసం కేటాయించింది. వెనుకబడిన వర్గాలవారికి ఏమి కావాలో ప్రభుత్వం నిర్ణయించడమే కాకుండా వెనుకబడిన వర్గాల వారే తమ కోర్కెలను తాము స్పష్టంగా చెప్పడం కోసం ప్రత్యేకంగా మహాసభలు జరిపి వారి సమస్యలను పూర్తిగా పరిష్కరించడానికి చర్యలు తీసుకొన్నది.

హరిజనులు, గిరిజనులు, ఇతర బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సుకోసం, సంక్షేమంకోసం, రాష్ట్రంలో పెక్కు సంస్థలు పని చేస్తున్నాయి. విడిగా ప్రభుత్వ శాఖలు ఏర్పాటు అయ్యాయి. హరిజనులపై ఎక్కడైనా అత్యాచారాలు జరిగితే దోషులను శిక్షించడానికి సంచార న్యాయస్థానాలు ఏర్పాటుచేయాలని ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకొన్నది. పౌర హక్కుల చట్టాన్ని ఉల్లంఘించి అస్పృశ్యతను పాటించేవారిపైన తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు, పోలీసు అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. మైనారిటీ వర్గాలపట్ల కూడా ప్రభుత్వం ఎంతో ఆదరాభిమానాలు చూపిస్తున్నది. వారి పురోభివృద్ధి నిమిత్తం ఒక కమిషన్ ఏర్పాటు చేసింది.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

## రైతాంగం సంక్షేమం

రైతుల పట్ల, ముఖ్యంగా పేద రైతుల పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ, ఆసక్తి ఉన్నాయి. సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ పరంగా సహాయ సహకారాలు అందించి, వారి సంక్షేమానికి పాటు పడాలని ప్రభుత్వ అభిమతం. రైతుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి వైఖరికి ఒక ఉదాహరణ చెప్పవలసి ఉంది.

1979 ఫిబ్రవరి 1వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం సందర్శించినప్పుడు అక్కడి రైతులు తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకొని రెవెన్యూ అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. ఇది రైతాంగానికి ఎంతో హర్షం కలిగించింది. ఇలాంటి సంఘటనలు మరెన్నో ఉన్నాయి. రైతాంగం సమస్యలను అవకాశం ఉన్నంతలో పరిష్కరించడానికి సాయశక్తులా ఆయన ప్రయత్నిస్తున్నారు. పేద రైతాంగం ఆయనను రైతు బాంధవుడని అభిమానిస్తున్నది. భీమవరం కళాశాలలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఇలా అన్నారు: "రైతుల సమస్యలు ప్రభుత్వానికి తెలుసు. వారిని ఆదుకొని, వారి ఇబ్బందులను తొలగించేందుకు, వారి ప్రయోజనాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నది."

1979 నవంబరు 21వ తేదీన వ్యవసాయ పరిశ్రమల సంస్థ ఏర్పాటు చేసిన ఒక సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు :

"గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోపాటు నిరుద్యోగులకు పెద్దయెత్తున ఉపాధి కల్పించే పథకాలను ఈ సంస్థ చేపట్టాలి.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

వ్యవసాయదారుల ఉత్పత్తులపై పరిశోధన జరిపి వాటి నాణ్యతను అభివృద్ధి పరచి, వాటిని పంపిణీ చేసే విధానాన్ని, వాటి ద్వారా ఇతర ఉత్పత్తులను తయారు చేసే అనుబంధ పరిశ్రమలను నెల కొల్పే కార్యక్రమాన్ని ఈ కార్పొరేషన్ చేపట్టాలి. దాని వలన రైతులకు సరసమైన ధర గిట్టుబాటు అయ్యేటట్లు ఉత్పత్తులను వారు ఏ ఇబ్బందులు లేకుండా అమ్ముకునేందుకు ఈ సంస్థ కృషి చేయాలి. రైతుల శ్రేయస్సుకై ఉద్దేశించిన ఈ సంస్థపై అధిపత్యం రైతుల చేతుల్లోనే ఉండాలి. అభివృద్ధికి అవసరమైతే పెట్టుబడి పెట్టేందుకు రైతులు వెనుకాడరు. కనుక వ్యవసాయదారుల నుండి వారి శక్తిని దృష్టిలో పెట్టుకొని వాటా ధనం సేకరించటం ద్వారా, గ్రామీణ ప్రాంతాలలో రైతుల వద్ద ఉన్న మిగులు ధనాన్ని వారి ప్రయోజనానికే ఉపయోగించేందుకు కార్పొరేషన్ కృషి చేయాలి. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు రైతులకు ఈ సంస్థపై అధిపత్యం కల్పించేందుకు ప్రభుత్వం ఏ సహాయం కావలసినా అందిస్తుంది''.

వినియోగదారులకు నష్టం కలగని పద్ధతిలో రైతు తాను ఉత్పత్తి చేసిన సరుకుకు గిట్టుబాటు ధర లభించేటట్లు చేయడం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం దేశంలో ఇతర ప్రాంతాల ధరల ప్రభావం మనపైన కూడా కొంత ఉంటుంది. అయినప్పటికీ పంటను పండించే రైతుకు, పంటను అనుభవించే వినియోగదారుకు న్యాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుస రిస్తున్నవిధానంఉపయోగపడుతున్నదని నిస్సందేహంగాచెప్పవచ్చు.

## రెవెన్యూ పాలనలో సంస్కరణలు

సస్య విప్లవంతో పాటు రెవెన్యూ పాలనలో అపూర్వమైన మార్పులు వచ్చాయి. ప్రభుత్వ కార్యాలయాలకు రైతు పరుగులు

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

తీయునవసరం లేకుండా ప్రభుత్వ సిబ్బందే రైతుల వద్దకు వెళ్లేటట్లు చేయడం డాక్టర్ చెన్నారెడ్డి అనుసరిస్తున్న విధానాల అంతర్యం. రైతుల పాస్ పుస్తకాల గురించి చాలా కాలంగా వినడమే కాని క్రియలో జరిగింది ఏమీ లేదు. కాని, రాష్ట్రంలో కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ విషయంలో నిర్దిష్టమైన చర్యలను తీసుకున్నారు. ప్రతి రైతుకూ తనకున్న భూమి వివరాలను తెలిపే పుస్తకాలను ఇచ్చే కార్యక్రమం ముమ్మరంగా అమలుజరుగుతున్నది. పాస్ పుస్తక పథకం రైతులకు గొప్ప వరం భూమి హక్కుల రికార్డు రైతుకు శ్రీరామ రక్ష. ఇంతేకాక, భూమిశిస్తు విధానంలో కొత్త దృక్పథానికి రాష్ట్ర ప్రభుత్వం నాంది పలుకుతున్నది.

చేనేత పనివారు, ఇంకా ఇతర చేతి వృత్తులవారు, మత్స్య, గిత పారిశ్రామికులు తదితర బలహీన వర్గాల కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు జరుపుతున్నది. 1979 మే 17వ తేదీన కాకినాడ సందర్శించినప్పుడు ముఖ్యమంత్రి అక్కడి మత్స్య పారిశ్రామికుల స్థితిగతులను పరిశీలించి అక్కడికక్కడే సహాయ చర్యలను ప్రకటించారు. కొంత మంది మత్స్య పారిశ్రామికులకు కాకినాడ రేవులో శిక్షణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై కృషి

రాష్ట్రం సుసంపన్నం కావడానికి, తలసరి ఆదాయం పెరగడానికి, ఉద్యోగావకాశాల మెరుగుదలకు పారిశ్రామికీకరణ తప్పనిసరి. అందువల్లనే డాక్టర్ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేసిన తరువాత పట్టుదలగా విశాఖపట్టణం ఉక్కు కర్మాగారం కోసం పనిచేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో దానిని సాధించి, తెలుగు ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చారు. ఇంత

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

వరకు మన రాష్ట్రంలో నెలకొన్న పరిశ్రమలన్నీ ఒక ఎత్తు కాగా, సోవియట్ యూనియన్ సహకారంతో విశాఖపట్టణం వద్ద ఏర్పడుతున్న ఉక్కు కర్మాగారం మరొక ఎత్తు. ఇంతేగాక ఒరిస్సా, ఆంధ్ర సరిహద్దు సమీపంలో ఒక అల్యూమినా కర్మాగారం కూడా సోవియట్ యూనియన్ సహకారంతో ఏర్పడబోతున్నది. రామగుండం ఎరువుల కర్మాగారంలో ప్రయోగాత్మకంగా యూరియా ఉత్పత్తి ఇటీవలే ప్రారంభం అయింది.

## పారిశ్రామికాభివృద్ధి

ప్రభుత్వ రంగంలోనే కాక ప్రైవేటు 'రంగంలో కూడా పరిశ్రమలను అభివృద్ధి పరచడానికి డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వం కృషిచేస్తున్నది. ఇతర రాష్ట్రాలకు చెందిన పారిశ్రామికులకు కూడా ఎన్నో సదుపాయాలు కల్పించి మన రాష్ట్ర సత్వర పారిశ్రామికీకరణకు దోహదం చేస్తున్నది. చిన్న తరహా పరిశ్రమల రంగంలో మన రాష్ట్రం ఇటీవల శీఘ్రతర అభివృద్ధిని సాధించడం మరొక విశేషం. ప్రభుత్వ ఆధ్వర్యాన పెక్కు సహాయక సంస్థలు ఏర్పడి ఉత్సాహవంతంగా పని చేస్తున్నాయి 1956 సంవత్సరంలో మన రాష్ట్రంలో కేవలం 12 వందల చిన్న తరహా పారిశ్రామిక యూనిట్లు మాత్రమే ఉండగా, ఈనాడు అవి 22 వేల వరకు పెరగడం మనందరికీ గర్వకారణం.

## వైద్య సౌకర్యాలు

వైద్య రంగంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు మొదలైనాయి. వివిధ పట్టణాలలోని ఆసుపత్రులలో పడకల సంఖ్యను పెంచడానికి, ఇతోధికంగా సౌకర్యాలు కల్పించడానికి

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు వైద్య సదుపాయాలు కల్పించడానికి ఇటీవల ప్రభుత్వం గణనీయంగా కృషిచేసింది. హైదరాబాదులో ఒకప్పుడు నిజామ్ నవాబు నివసించిన రాజప్రాసాదంలో ఆధునిక సౌకర్యాలు కలిగిన ఆసుపత్రిని నెలకొల్పడానికి డాక్టర్ రెడ్డి చేసిన ప్రయత్నం కొంత ఫలించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలనుకున్న ఈ భవన సముదాయం ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వపరమై ప్రజావసరాలను తీర్చడానికి ఉపయోగపడుతున్నది. ఇది మనందరికీ హర్షదాయకమైన విషయం.

## విద్యారంగంలో కొత్త విధానం

విద్యారంగానికి సంబంధించి డాక్టర్ చెన్నారెడ్డి గారు, రూపొందించిన నూతన విధానం జాతీయ స్థాయిలో అందరి మన్ననలను పొందింది. ప్రాథమిక దశలోనే విద్యార్థులలో నైతిక విలువలను, క్రమశిక్షణను, దేశభక్తిని పెంపొందించేందుకు ఆయన తలపెట్టిన నూతన విధానం అభ్యుదయ విద్యావిధానంగా ప్రసిద్ధి చెందింది. అభ్యుదయ పాఠశాలల్లో యోగవిద్యవంటి కార్యక్రమాలు అమలు జరపడం యువతరంలో నవచైతన్యానికి నాంది పలికింది.

మన విద్యా విధానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అతి ముఖ్యమైన మరొక మార్పు వృత్తికి, జీవనోపాధికి ఉపయోపడే విద్యను బోధించడం. సాధారణ విద్యతో జోడించి ఈ వృత్తి విద్యా శిక్షణను పెంపొందించాలని డాక్టర్ చెన్నారెడ్డి సంకల్పం.

ప్రతి బాలుడిని, బాలికను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటం మన విద్యా విధాన కర్తవ్యం కాగా, ప్రజలందరిలో నైతిక ప్రమా

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ణాలను పెంపొందించడానికి కూడా డాక్టర్ చెన్నారెడ్డి కృషి చేస్తున్నారు. ఆస్తిక ప్రజల సౌకర్యార్థం దేవాలయాలను పునరుద్ధరించాలని, దేవాలయాల నిధులు మన సంస్కృతీ వికాసానికి, విద్యాభివృద్ధికి, నైతిక స్థాయి పెరగడానికి ఉపయోగపడాలని డాక్టర్ చెన్నారెడ్డి అభిమతం. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు తదనుగుణంగా రూపుదాలుస్తున్నాయి. రామాయణ, భారతాది గ్రంథాలను చౌకగా ప్రజలకు అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి

రాష్ట్రంలో చలన చిత్ర పరిశ్రమాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలిస్తున్నాయి. చలన చిత్రాలకు పెట్టుబడులు సమకూర్చే సంస్థకు ఇటీవలే ఎక్కువ నిధులను మంజూరు చెయడం, చలన చిత్ర పరిశ్రమకు సంబంధించిన వారు హైదరాబాదులో స్థిరపడటానికి ఇతోధికంగా సౌకర్యాలు కల్పించడం అందరికీ తెలిసిన విషయాలే. వచ్చే కొద్ది సంవత్సరాలలో మద్రాసు కంటె హైదరాబాద్ నగరం చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి దృష్ట్యా సమధిక ప్రాముఖ్యం వహిస్తే అది నేడు మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల చలవే.

## గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు

రాష్ట్ర ప్రభుత్వం, సగర్వంగా చెప్పుకోతగిన విజయాలలో ఒకటి ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించే పథకం. రవాణా సౌకర్యాలు పెంపొందితే కాని మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడదని భావించి, డాక్టర్ చెన్నారెడ్డి ఈ కార్యక్రమానికి రూప కల్పన చేశారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా పథకానికి

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

కార్య రూపం ఇచ్చారు. మారుమూల గ్రామాలకు సయితం బస్సులు వెళ్లడమే కాక, ఈ పథకం వల్ల జరిగిన మరొక మేలు గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు సౌకర్యాలు త్వరితగతిని మెరుగు పడడం. కడచిన రెండు సంవత్సరాలలో అసంఖ్యాకంగా బస్సు డిపోలు ఏర్పడ్డాయి. కొత్త మార్గాలలో బస్సులు నడుస్తున్నాయి.

గ్రామీణ ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా ఇటీవలి సరుకుల రవాణాకు ఆర్. టి. సి. సర్వీసులను ఉపయోగించే పథకాన్ని కూడా అమలులోకి తెచ్చారు.

రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణాన్ని శీఘ్రతరం చేయడానికి కూడా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. నాగార్జునసాగర్ ఎడమ కాలువ నిర్మాణం ఇటీవలే పూర్తి కావడం మనందరికీ తెలుసు. ఖమ్మం జిల్లాలో వేలాది ఎకరాలకు ఇప్పుడు నీటి పారుదల సౌకర్యం ఏర్పడింది. ఇలాగే పోచంపాడు ప్రాజెక్టు క్రింద కాలువల నిర్మాణాన్ని వేగిర పరచడానికి కూడా ప్రభుత్వం పూనుకొన్నది.

## విద్యుచ్ఛక్తి రంగంలో విశేషాభివృద్ధి

విద్యుచ్ఛక్తి వాడకం మన రాష్ట్రంలో వెయ్యి మెగావాట్ల స్థాయిని దాటడం రాష్ట్రాభివృద్ధికి మరొక నిదర్శనం. వర్షాభావంవల్ల రిజర్వాయర్లలో నీటి మట్టం తగ్గి జల విద్యుత్తు ఉత్పాదన ఒకింత తగ్గినప్పటికీ పరిశ్రమలకు ఇబ్బంది కలగకుండా చేయడానికి, వాడకం దారులకు అసౌకర్యం ఏర్పడకుండా చేయడానికి ప్రభుత్వం చేయవలసిన కృషి యథావత్తు చేస్తున్నది. త్వరలోనే మన విద్యుదుత్పాదన ఇంకా పెరిగి, ఇరుగుపొరుగు రాష్ట్రాలకు కూడా విద్యుచ్ఛక్తిని సహాయం చేయగల స్థితిలో ఉంటాము.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

## శ్వేత విప్లవం

మన రాష్ట్రంలో "శ్వేత విప్లవం" రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడింది. గ్రామీణులు పాడి పరిశ్రమ ద్వారా తమ ఆదాయాన్ని అభివృద్ధి చేసుకున్నారు. పేద గిరిజనులకు సహితం ప్రభుత్వం గేదెలను సరఫరా చేసి వారి ఆదాయాన్ని పెంచడానికి తోడ్పడింది. రాష్ట్రంలో ఇప్పటి పాల ఉత్పత్తి వివరాలను పరిశీలిస్తే కొన్ని సంత్సరాల క్రిందటి అంకెలకు పోలికే లేనంతగా అభివృద్ధి కనిపిస్తున్నది.

## మంచినీటి కొరత నివారణ కృషి

గ్రామీణులు అనుభవించే ఇబ్బందులలో అతి ముఖ్యమైనది మంచినీటి ఎద్దడి. త్రాగే నీటి కోసం మైళ్ళ దూరం వెళ్లవలసిన పరిస్థితి తప్పించాలని, శాశ్వతంగా ఈ సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి దీక్ష ఉన్నది. అందుకే వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే ఒక బృహత్ పథకాన్ని డాక్టర్ చెన్నారెడ్డి మంత్రివర్గం రూపొందించింది.

గ్రామాల నుంచి పట్టణాలకు వలస కొనసాగుతుండటం వల్ల విశ్వవిద్యాలయాలనుంచి పట్టభద్రులై వస్తున్న యువకుల సంఖ్య పెరుగుతుండటం వల్ల మరింతగా ఉపాధి అవకాశాలను కల్పించవలసిన అవసరం ఏర్పడింది. ఈ అవసరాన్ని గుర్తించి డాక్టర్ చెన్నారెడ్డి యుద్ధ ప్రాతిపదికపై ప్రత్యేక కార్యక్రమాలు అమలు జరపడానికి ఆదేశించారు. ఉద్యోగ కల్పన విషయంలో ఆయన కొత్త పద్ధతులను ప్రవేశపెట్టారు. ఒక ప్రత్యేక అధికారి ఉపాధి అవకాశాల విస్తరణ నిమిత్తం నియమితులైనారు ప్రతి శాఖను

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఎప్పటి కప్పుడు సంప్రదిస్తూ ఉద్యోగావకాశాలను పెంపొందించడం ప్రత్యేక అధికారి కర్తవ్యం.

ఇంతకు ముందే పేర్కొన్నట్టు, రాష్ట్రాభివృద్ధి కృషిలో అందరి సహకారాన్ని అందుకొనడానికి ప్రయత్నించి ముఖ్యమంత్రి ఉత్తమ కార్యశీలి అని నిరూపించుకొన్నారు. అందరూ సదవగాహనతో పనిచేయాలని అయన అకాంక్ష. 1979 జనవరి 21వ తేదీన జూబిలీ హాలులో జరిగిన సభలో మాట్లాడుతూ ''ప్రజలకు సేవచేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సదవగాహన, సుహృద్భావం ఉండాలని నేను మరొకసారి నొక్కి చెబుతున్నాను''. అన్నారాయన.

1979 మార్చి 16వ తేదీన శాసనసభలో ప్రసగింస్తూ తమ అభిప్రాయాన్ని ఈ విధంగా వెల్లడించారు ''సమష్టిగా రాష్ట్ర బాధ్యతను నిర్వహించే బాధ్యత మనందరిపైన ఉన్నది, నేను అందరితోను కలిసి వీలైనంతవరకు దేశానికి ఉపయోగపడే పని చేయడానికి ప్రయత్నిస్తారు. జనం మధ్యలో ఉండాలని, ఉండి పెరగాలని, పెరిగి మీరూ మేమూ కలిసి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్ష ఉంది''.

అందరి అభిప్రాయాలను సేకరించి అందులోని మంచి గుర్తించే విశాల దృక్పథం డాక్టర్ చెన్నారెడ్డిలో మెండుగా కనిపిస్తుంది. ఇది ఆయన తన ప్రసంగాలలో అనేక పర్యాయాలు స్పష్టం చేశారు.

ఒక సందర్భంలో ఆయన ఇలా అన్నారు: ''హిందువులు అయినా, క్రైస్తవులు అయినా, ముస్లిములు అయినా, ఏ మతంలోని

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

పెద్దలనైనా నేను గుర్తిస్తాను. ప్రతి వ్యక్తికీ మత స్వేచ్ఛ ఉన్నది. దానిని నేను పాటిస్తాను.

## శాంతి భద్రతలు

గత రెండున్నర సంవత్సరాల పాటు కేంద్రంలోని ప్రభుత్వం అసమర్థతవల్ల దేశంలో అశాంతి, అలజడి, పెరిగింది. దాని ప్రభావం మన రాష్ట్రంలో కూడా కొంత ఉంది. అయితే, శాంతిభద్రతలను పరిరక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తున్నది. ఈ కృషి ఫలితంగా ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంతో మెరుగుగా ఉంది. ఇంతకంటె పరిస్థితిని మరింత మెరుగు పరచాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. మేడ్చల్‌లో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ డాక్టర్ చెన్నారెడ్డి ఇలా అన్నారు :

"సమాజ ప్రయోజనాలకు హాని కలిగించే, శాంతిభద్రతలకు భంగం కలిగించే సంఘ విద్రోహ శక్తులను అరికట్టి, శాంతికాముక ప్రజలకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. శాంతి భద్రతల ద్వారానే ప్రగతి సాధ్యపడగలదనే విషయం ఏ ఒక్కరూ విస్మరించరాదు. శాంతిభద్రతల పరిరక్షణకు, హింసా విధానాన్ని వ్యతిరేకించడానికి అన్ని పార్టీల సహకారం స్వీకరించడానికి మా ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే''.

## ప్రభుత్వోద్యోగులు నా కుటుంబ సభ్యులు

ఏ ప్రభుత్వమైనా ప్రజలకు సేవ చేయాలంటే అది అధికార సిబ్బంది పరంగానే జరగాలి. అధికార సిబ్బందిలో అసంతృప్తిని తొలగించి వారి కష్టనిష్ఠురాలను పరిష్కరించి, ప్రభుత్వ

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

యంత్రాంగం ప్రజా సేవకు అంకితమై ఉండాలని డాక్టర్ చెన్నా రెడ్డి అభిమతం. అందుకే వేతనాల సవరింపు కమిషన్ ఇచ్చిన నివేదికను సంపూర్ణంగా ఆమోదించి, భారమైనప్పటికీ ఖర్చును భరించడానికి అంగీకరించి ప్రభుత్వ ఉద్యోగులందరికీ మేలు చేశారు డాక్టర్ చెన్నారెడ్డి. ఆయన దృష్టిలో ప్రభుత్వ ఉద్యోగులు ఆయన కుటుంబ సభ్యులే. మార్చి 15వ తేదీన శాసనసభలో ప్రసంగిస్తూ ఆయన "నేను ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం వారందరిని (ప్రభుత్వ ఉద్యోగులను) నా పిల్లలుగా చూస్తాను. నా కుటుంబంలో సభ్యులుగా పరిగణిస్తాను. ఈ కుటుంబానికి పెద్దగా ఉండటం నాకు మీరు ఇచ్చిన గౌరవం".

## ప్రజల భాషలోనే పరిపాలన

ప్రజల భాషలో పరిపాలన జరిగితేనే ప్రజలకు సంతృప్తి కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, ఈ లక్ష్యాన్ని త్వరగా సాధించడానికి చర్యలు తీసుకుంటున్నది. ఈ విషయమై ముఖ్య మంత్రి తన అభిప్రాయాలను ఒకసారి ఇలా వివరించారు:

"పరిపాలనను పూర్తిగా వికేంద్రీకరించి దానిని క్రింది గ్రామ స్థాయికి తీసుకు వెళ్ళాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం. వికేంద్రీకృత పద్ధతిలో ఒక స్థాయి పరిపాలన గ్రామాలకు పరిమితం చేసినప్పుడు సహజంగా స్థానిక భాషలకు ప్రాధాన్యత లభించి, ఆ భాషలోనే పరిపాలనా వ్యవహారాలు కొనసాగుతాయి. దైనందిన పరిపాలన తెలుగులోనే కొనసాగాలన్నది, అది ప్రజలకు అత్యంత సన్నిహితంగా ఉండాలన్నది ఈ ప్రభుత్వఉద్దేశం. అందువల్లనే ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలనను వికేంద్రీకరించడంద్వారా తెలుగు

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org